www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం | 04 | నవంబర్ | 2026 | పేజీలు: 08



సురక్షిత నీరందించే లక్ష్యం

అధికారుల పనితీరు భేష్

మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ అనిమేష్ భట్టాచార్య



నల్గొండ, అక్షిత ప్రతినిధి : నల్గొండ జిల్లాలో రక్షిత మంచినీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత నిర్వహణ తీరు బాగుందని జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ అనిమేష్ భట్టాచార్య అన్నారు.నల్గొండ జిల్లాలో తాగునీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రతల అమలు తీరు అధ్యయనం నిమిత్తం 2 రోజుల జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రానికి రాగా, ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదన కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి ,జిల్లా అధికారులు పూల మొక్కలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రజలకు అందిస్తున్న రక్షిత మంచినీరు, పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు, మారుమూల గిరిజన ప్రాంతాలలో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం , పరిశుభ్రత, విద్య ,వైద్య సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో గతంలో ఫ్లోరైడ్ సమస్యను ఎదుర్కొన్న ప్రాంతాలు, అక్కడ తీసుకుంటున్న ..మిగతా 2లో



అధ్యాత్మిక పరవళ్ళు

గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలి

ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

కోడిచర్ల మైసమ్మ గుడిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలులి

పెంజర్ల ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పూజలు



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం కోడిచర్ల గ్రామంలోని ప్రసిద్ధ మైసమ్మ దేవాలయం వద్ద పెంజర్ల ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మైసమ్మ అమ్మవారికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ..మిగతా 2లో

ఆటలో ఓడినా.... జీవితంలో ఓడిపోలే

అభిమానుల ప్రేమ కొండంత బలం

బిగ్‌బాస్ నుంచి సూర్యాపేటకు వచ్చిన ఝాన్సీకి అభిమానుల ఘన స్వాగతం



సూర్యాపేట , అక్షిత బ్యూరో : బిగ్‌బాస్ లో ఎనిమిది వారాల పాటు కొనసాగి ఎలిమినేట్ అయిన సింగర్ ఝాన్సీ సూర్యాపేటకు చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న పట్టణ ప్రజలు, అభిమానులు మంగళవారం ఆమె ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ బిగ్‌బాస్ అగ్ని పరీక్షలో లక్షలాది మందిలో తనను ఎంపిక చేశారంటే అది అభిమానులు తనపై చూపిన ఆదరాభిమానాలేనని అన్నారు. ఎనిమిది వారాల పాటు తనకు మద్దతుగా నిలిచి, ఆదరించిన ప్రతి ఒక్కరికీ ..మిగతా 2లో

సురక్షిత నీరందించే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...



చర్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తాగునీటి పథకాలు, మిషన్ భగీరథ వచ్చిన తర్వాత ప్రజలకు అందిస్తున్న తాగునీటి సరఫరా వివరాలను మిషన్ భగీరథ ఎస్ ఈ నాగేశ్వరరావు తెలియజేశారు. పారిశుధ్య ,ఆరోగ్య విషయాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ తెలియజేయగా, పాఠశాల విద్య ,విద్యార్థుల సౌకర్యాలపై జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్రావు, అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, తాగునీరు, పిల్లల ఆరోగ్యం,తదితర అంశాలను జిల్లా సంక్షేమ అధికారి లావణ్యలు తెలియజేశారు.అనంతరం జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ అనివేశ్ భట్టాచార్య మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో తాగునీరు, పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ బాగుందని, అలాగే పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న వైద్యం, ఆరోగ్యం పారిశుధ్య కార్యక్రమాలను చక్కగా నిర్వహిస్తుండడం పట్ల జిల్లా యంత్రాంగాన్ని, అధికారులను ఆయన అభినందించారు .మారు మూల గిరిజన ప్రాంతాలతో పాటు, అన్ని గ్రామాలు, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో ప్రజలకు రక్షిత మంచినీటిని సరఫరా కొనసాగించాలని, అలాగే ఎల్ నినో పరిస్థితి దృష్ట్యా నీటిని వృధా చేయకుండా వినియోగపడేలా చూడాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తరచూ తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని, అప్పుడే విద్యార్థులకు రక్షిత మంచినీరు అందించిన వారం అవుతారని అన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలలో ఆర్ఓ ప్లాంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, మిషన్ భగీరథ ఎస్ ఈ నాగేశ్వరరావు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు రక్షిత మంచినీరు, పారిశుద్ధ్యం, వైద్య, ఆరోగ్యం, విద్యకు సంబంధించిన విషయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్ హెచ్ ఆర్ సి స్పెషల్ మానిటర్ కు వివరించారు.

అధ్యాత్మిక పరవళ్ళు



మొదటి పేజీ తరువాయి...

అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు ప్రజలలో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తాయని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పెంజర్ల ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి,గ్రామ వార్డు సభ్యులు మామిడి భారతమ్మ,కాటం రమాదేవి, కంటికి మై బుజ్జి,కమ్మరి వేదంతా,చారి,షేక్ అర్బన్,మంద మాధవి, రామట్ల రాములు,ఆకస్పల్లి మాధవి, మరియు దేశాల శారద, కోడిచర్ల ఉపసర్పంచ్ రాందాస్, నాయకులు బైగరి రాజు, జైపాల్,వనం జంగయ్య, పోచన్న,మంద శ్రీను,గోపాల్ నాయక్, మల్లేష్ యాదవ్,బిచ్యా నాయక్,సిద్దాపూర్ రమేష్, నరేందర్,రెడ్యా నాయక్,శివ చారి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఆటలో ఓడినా.... జీవితంలో ఓడిపోలే



మొదటి పేజీ తరువాయి...

హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బిగ్‌బాస్ నుంచి ఎలిమినేట్ అయినప్పటికీ జీవితంలో మాత్రం తాను ఓడిపోలేదని, అభిమానుల ప్రేమాభిమానాలే తనకు కొండంత బలమని పేర్కొన్నారు.సూర్యాపేటలో భాను,శ్రీకాంత్ అందించిన మద్దతు,సహకారం ఎంతో ప్రత్యేకమని,వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తన ప్రయాణంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తరుణ్,రమేష్,సైదులు, హేమలతతో పాటు పలువురు అభిమానులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో ప్రగతి పరుగులు!

మొదటి పేజీ తరువాయి...

బాధ్యతగా భావించే నాయకుడిగా పటాన్‌చెరు డివిజన్ మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పేరు స్థానికంగా వినిపిస్తోంది. కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో డివిజన్‌లోని వివిధ కాలనీల్లో మౌలిక వసతుల సమస్యలపై దృష్టి సారిస్తూ, ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలను తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సందర్భాలు ఉన్నాయి. పటాన్‌చెరు వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక ప్రాంతం కావడంతో జనాభా, వాహనాల రాకపోకలు, కొత్త కాలనీల విస్తరణకు అనుగుణంగా మౌలిక వసతుల అవసరాలు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, వీధి దీపాలు, ప్రజా సదుపాయాలు వంటి అంశాలు కీలకంగా మారాయి.

రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

డివిజన్‌లో రహదారుల సమస్యను పరిష్కరించేందుకు పలు ప్రాంతాల్లో రోడ్డు పనులపై దృష్టి పెట్టి..పటాన్‌చెరు డివిజన్‌లో జాతీయ రహదారి నుంచి ఎంజీ రోడ్డు, మున్నూరుకాపు ఫంక్షన్‌హాల్ వైపు చేపట్టిన సీసీ రోడ్డు పనులను మెట్టు కుమార్ యాదవ్ పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను సూచించారు. శాంతినగర్ కాలనీలో పర్యటించిన సమయంలో రోడ్లకు సంబంధించిన సమస్యలను పరిశీలించి, ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.

డ్రైనేజీ సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన

పటాన్‌చెరు వంటి ప్రాంతంలో వర్షాకాలంలో డ్రైనేజీ సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ప్రధాన అంశాల్లో ఒకటి. జేపీ కాలనీ, అంబేద్కర్ కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి మురుగునీరు రోడ్లపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. శాంతినగర్ కాలనీలో డ్రైనేజీ జామ్ కావడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్న విషయాన్ని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా, జీహెచ్ఎంసి సిబ్బందిని పిలిపించి పూడిక తొలగించే చర్యలు చేపట్టారు. ప్రజలకు నేరుగా ఇబ్బంది కలిగించే సమస్యలపై అధికారులు స్పందించేలా చేయడంలో క్షేత్రస్థాయి పర్యటనలకు ప్రాధాన్యం ఇచ్చారు.

పారిశుధ్యంపై కూడా నిఘా

పట్టణ అభివృద్ధిలో పారిశుధ్యం కీలకమైన అంశం. రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించాలని, ప్రజలకు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా అవగాహన కల్పించాలని అధికారులకు సూచిస్తూ పటాన్‌చెరు డివిజన్‌లో పర్యటించారు. అభివృద్ధి పనులతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంపైనా దృష్టి అవసరమనే విషయాన్ని ఆయన పర్యటనలు తెలియజేస్తున్నాయి.

ప్రజా ఆరోగ్యానికి వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు

ప్రజలకు మౌలిక వసతులతో పాటు ఆరోగ్యకరమైన జీవనానికి అవసరమైన సదుపాయాలపైనా దృష్టి పెట్టారు. శాంతినగర్, శ్రీనగర్ కాలనీల్లో పర్యటించిన సందర్భంగా వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించాలని జీహెచ్ఎంసి సిబ్బందికి సూచించారు. అదే సమయంలో కృషి డిఫెన్స్ కాలనీ, మైత్రి క్రీడా మైదానంలో నిర్మిస్తున్న ఓపెన్ జిమ్‌ల పనులను పరిశీలించి, నాణ్యతా లోపాలు లేకుండా పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

సమస్యలపై కౌన్సిల్‌లోనూ గళం

డివిజన్ సమస్యలను స్థానిక స్థాయిలో పరిశీలించడంతో పాటు జీహెచ్ఎంసి కౌన్సిల్‌లో కూడా ప్రస్తావించిన సందర్భాలు ఉన్నాయి. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి అంశాలపై పటాన్‌చెరు డివిజన్ సమస్యలను పరిష్కరించాలని కౌన్సిల్ సమావేశంలో కోరారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయి నుంచి కౌన్సిల్ స్థాయి వరకు తీసుకెళ్లడం ప్రజాప్రతినిధి బాధ్యతలో కీలకమైన భాగం.



ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం

కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో పలు కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పింది.. చెప్పినట్లుగా చేసి చూపించారు. ప్రజాప్రతినిధికి ప్రజలతో ఉండే సంబంధమే అసలు బలం. కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుల కోసం ఎదురుచూడటం ఒక విధానం అయితే, ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకోవడం మరో విధానం. పటాన్‌చెరు డివిజన్‌లో ఆయన చేపట్టిన పర్యటనలు ప్రగతి వైపే తీసుకెళ్లాయి.

అభివృద్ధి అంటే కేవలం ఒక పని కాదు

ఒక డివిజన్ అభివృద్ధి చెందాలంటే కేవలం రోడ్డు నిర్మాణం ఒక్కటే సరిపోదు. రోడ్లు ఉండాలి...డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండాలి.వీధి దీపాలు వెలగాలి.పారిశుధ్యం మెరుగుపడాలి.పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌ల వంటి ప్రజా సదుపాయాలు అందుబాటులో ఉండాలి.కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు అధికారులు స్పందించాలి.ఈ అంశాలన్నింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్లినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమయ్యేలా మెట్టు కుమార్ యాదవ్ ప్రయాణం కొనసాగింది. పటాన్‌చెరు డివిజన్‌లో ఈ తరహా మౌలిక వసతుల అంశాలపై మెట్టు కుమార్ యాదవ్ క్షేత్రస్థాయిలో పర్యటించి, అధికారులతో సమన్వయం చేసిన సందర్భాలు చాలా వార్త పత్రికల్లో నమోదయ్యాయి.



గత అనుభవం.. భవిష్యత్ ప్రణాళికలపై ఆసక్తి...

మాజీ కార్పొరేటర్‌గా పనిచేసిన అనుభవంతో ప్రస్తుతం కూడా పటాన్‌చెరు ప్రాంత అభివృద్ధి అంశాలపై ఆయన దృష్టి సారిస్తున్నట్లు ఇటీవల నమోదైన కార్యక్రమాలు సూచిస్తున్నాయి. 2026 సెప్టెంబర్‌లో శ్రీనగర్ కాలనీలో రూ.19 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి మెట్టు కుమార్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఇది పటాన్‌చెరు ప్రాంతంలో డ్రైనేజీ, వర్షపు నీటి నిర్వహణ వంటి అంశాలు ఇప్పటికీ ఎంత కీలకంగా ఉన్నాయో కూడా తెలియజేస్తోంది.

పటాన్‌చెరు రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా..

ప్రజాప్రతినిధి పదవిలో ఉన్న కాలం ముగిసినా.. ప్రజల సమస్యలపై చర్చ మాత్రం ఆగదు.తాను పనిచేసిన ప్రాంతంలో జరిగిన అభివృద్ధి.పూర్తయిన పనులు.ఇంకా పూర్తి కావాల్సిన పనులు.ప్రజల అవసరాలు.భవిష్యత్ ప్రణాళికలు.ఇవన్నీ ఒక నాయకుడి రాజకీయ ప్రయాణాన్ని నిర్ణయించే ముఖ్యమైన అంశాలు. ఈ నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పేరు మరోసారి పటాన్‌చెరు రాజకీయ, ప్రజా చర్చల్లో వినిపిస్తోంది. గతంలో డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, ప్రజా ఆరోగ్యానికి సంబంధించిన సదుపాయాలు, ఇతర మౌలిక వసతుల అంశాలపై క్షేత్రస్థాయిలో పనిచేసిన అనుభవం తనకు ఉందని ఆయన వర్గం చెబుతోంది.

ఇక ముందు పటాన్‌చెరు మరింత విస్తరించనున్న నేపథ్యంలో...

"గత అనుభవంతో భవిష్యత్ అభివృద్ధికి ఏ విధమైన ప్రణాళిక?"అనే అంశం ఇప్పుడు స్థానికంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రజల మధ్య ఉండే నాయకుడికి ప్రజల సమస్యలే ప్రధాన అజెండా....పటాన్‌చెరు డివిజన్‌లో కార్పొరేటర్‌గా పనిచేసిన కాలంలో మౌలిక వసతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, ప్రజా సదుపాయాలపై అధికారులతో సమన్వయం చేసిన సందర్భాలు మెట్టు కుమార్ యాదవ్ రాజకీయ ప్రస్థానంలో నమోదయ్యాయి. పదవి మారవచ్చు... బాధ్యత మారవచ్చు... కానీ ప్రజల సమస్యలపై స్పందించే నిబద్ధతే ఒక ప్రజాప్రతినిధి అసలు గుర్తింపు. పటాన్‌చెరు అభివృద్ధి ప్రయాణంలో తనకు ఉన్న అనుభవాన్ని భవిష్యత్‌లో బ్రహ్మాండంగా నిర్వహిస్తారని డివిజన్ ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. తన పదవి కాలం బాధ్యతగా.. జవాబుదారితనంగా నిర్వహించిన.. మెట్టు కుమార్ యాదవ్ కు ప్రజల ఆశీర్వాదం తన వెంటే ఉంటుందని మెట్టు వర్గీయులు తెలుపుతున్నారు. తన ఐదు సంవత్సరాల పదవి కాలంలో ప్రగతియే ఏజెండాగా ముందుకు సాగిన మెట్టు కుమార్ యాదవ్ కు డివిజన్ ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తారని.. అభిమానిస్తారని మెట్టు వర్గీయులు తమ అభిప్రాయం తెలుపుతున్నారు.

సన్నూరు ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

రూ.10 కోట్లతో చేపట్టిన పునర్నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్ష



రాయపర్తి అక్షిత ప్రతినిధి: రాయపర్తి మండలం సన్నూరు గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ స్వయంభూ వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనుల పురోగతిపై పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే, కలెక్టర్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.10 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ



నిధులతో చేపట్టిన పనుల పురోగతిని ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాల వివరాలపై ఆరా తీశారు. ఈ నిధులతో రూ.261.89 లక్షలతో కోనేరు, రూ.57.28 లక్షలతో అనివెట్టి మండపం, రూ.15.94 లక్షలతో శ్రీ లక్ష్మీ అమ్మవారి ఆలయం, రూ.242.24 లక్షలతో 1,344 అడుగుల ప్రాకార గోడ, రూ.39.89 లక్షలతో పోర్టికో మండపం, రూ.120 లక్షలతో శివాలయం, రూ.60 లక్షలతో ఆలయ సుందరీకరణ పనులు చేపట్టేందుకు ప్రతిపాదించారు. ఇప్పటివరకు అనివెట్టి మండపం, పోర్టికో మండపం, ప్రాకార గోడ, ఔటర్ ప్రాకార గోడ పనులు పూర్తయ్యాయి. కోనేరు, శివాలయం, శ్రీ ఆండాళ్ అమ్మవారి ఆలయ నిర్మాణం, ప్రవేశ ద్వారాలు, మండపాల సుందరీకరణ పనులు ఇంకా చేపట్టాల్సి ఉంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక సర్పంచ్, ఆలయ ధర్మకర్తలు, అభివృద్ధి కమిటీ బాధ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణపై గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల అవగాహన ర్యాలీ



చౌటుప్పల్/ అక్షిత న్యూస్: నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలనే సందేశంతో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు పట్టణ పురవీధుల్లో వినూత్న అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ పట్టణంలోని వీధుల్లో తిరుగుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు నీటి ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి నీటి బొట్టు అమూల్యమైనదని, ఒక్క చుక్క నీటిని కూడా వృథా చేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు.

ప్రస్తుతం నీటి వనరుల ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతి కుటుంబం నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని, అవసరమైనంత మాత్రమే వాడుకోవాలని విద్యార్థులు సూచించారు. ముఖ్యంగా రాబోయే వేసవిలో నీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఇప్పటి నుంచే నీటి పొదుపును అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులు చౌటుప్పల్ అగ్నిమాపక స్టేషన్‌ను సందర్శించి పోలీసు సిబ్బందిని కలిసి నీటి సంరక్షణ గురించి వివరించారు. విద్యార్థుల చొరవను చూసి పట్టణ ప్రజలు, పోలీసు అధికారులు, పట్టణ ప్రముఖులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

చిన్న వయస్సులోనే సామాజిక బాధ్యతను గుర్తించి, ప్రతి ఇంటికి వెళ్లి నీటి సంరక్షణ సందేశాన్ని అందించడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ గ్రోవ్ విద్యాసంస్థల చైర్‌పర్సన్ బండి వీణ అనిల్ రెడ్డి, డైరెక్టర్ సాదిపల్లి లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్



ఖమ్మం/అక్షిత బ్యూరో : ఖమ్మం సుడా కార్యాలయంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం సుడా ఇంజనీరింగ్ అధికారులతో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని వివిధ డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల పురోగతిని డివిజన్ల వారీగా సమీక్షించారు.

పెండింగ్ పనులను ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని ప్రతి పని నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.అలాగే కాంట్రాక్టర్లు తమకు కేటాయించిన పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు నిత్యం ఉపయోగపడే అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలిస్తానని చైర్మన్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ ఈఈ కృష్ణలాల్ డీఈలు ధరణి శ్రీనివాస్ మురళి నరేందర్ ఏఈలు నరేంద్ర తేజ యాకూబ్ యాకూబ్ వలి అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్.జి.ఎఫ్ టోర్నమెంట్‌లో కోదాడ జట్టుకు ప్రథమ బహుమతి



కోదాడ అక్షిత ప్రతినిధి: తిరుమలగిరిలో నిర్వహించిన ఎస్.జి.ఎఫ్ సూర్యాపేట జిల్లా స్థాయి టోర్నమెంట్ అండ్ సెలెక్షన్స్‌లో అండర్-17 బాలుర విభాగంలో కోదాడ జట్టు ప్రథమ బహుమతి సాధించింది. విజయం సాధించిన జట్టులో సభ్యులుగా ఉన్న చిలుకూరు కళాశాల విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కె. శోభారాణి అభినందించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు సోమపంగు లెనిన్‌తో పాటు కళాశాల లెక్చరర్లు ఆదినారాయణ, శ్రీను, నరేష్, గోపాలకృష్ణ, సురేష్, సుధాకర్ రెడ్డి, రవీందర్, రాధిక, జ్యోతి, ప్రియాంక, నాగమణి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో మరింత ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలతో పాటు చదువులోనూ రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

ఎల్‌నినో ప్రభావం.... ముందస్తు చర్యలు

మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



చౌటుప్పల్/ అక్షిత న్యూస్: ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రానున్న రోజుల్లో నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ముందస్తు చర్యలు ప్రారంభించారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో కాలనీవాసులకు నీటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే బొబ్బల రాజశేఖర్ రెడ్డి బోర్‌వెల్ ఏర్పాటు చేయించారు. వేసవిలో నీటి కొరత ఏర్పడకుండా, ప్రజలకు తాగునీటి సమస్యలు ఎదురుకాకుండా ముందస్తు ప్రణాళికతో ఈ చర్యలు చేపట్టారు. బోర్‌వెల్ ఏర్పాటు అనంతరం మోటార్, విద్యుత్ పరికరాలను పరిశీలించి నీటి సరఫరాకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.ప్రజల అవసరాలను గుర్తించి సమస్యలు తలెత్తకముందే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారా 9వ వార్డుతో పాటు మున్సిపాలిటీ మొత్తానికి ప్రజలకు నీటి భరోసా కల్పించే దిశగా మున్సిపాలిటీ చర్యలు చేపడుతుందని చైర్పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ అన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

సన్నూరులో మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్పు



రాయపర్తి అక్షిత ప్రతినిధి: రాయపర్తి మండలం సన్నూరు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన లేధాల నర్సయ్య, చిన్నపాక గౌతమి కుటుంబాలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను కలిసి వారి మృతికి గల వివరాలను తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అనుకోని ఘటనలతో కుటుంబాల్లో నెలకొన్న విషాదం పట్ల విచారం వ్యక్తం చేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి జాటోత్ హామ్యా నాయక్ స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో ఘనంగా రీజినల్ స్థాయి కల్చరల్ మీట్



అక్షిత ప్రతినిధి భూపాలపల్లి: సింగరేణి సంస్థలో నూతనంగా ఉద్యోగాల్లో చేరిన యువ ఉద్యోగులు తమలోని కళా నైపుణ్యాలను వెలికితీసి, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని భూపాలపల్లి సింగరేణి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యక్రమాల గౌరవ కార్యదర్శి మర్రి సాయికృష్ణ అన్నారు.. భూపాలపల్లి లోని కృష్ణకాలని మినీ ఫంక్షన్ హాల్ లో సింగరేణి ఆధ్వర్యంలో రీజినల్ స్థాయి కల్చరల్ మీట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యక్రమాల గౌరవ కార్యదర్శి మర్రి సాయికృష్ణ హాజరై వినాయకుని చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల్లో దాగి ఉన్న కళా నైపుణ్యాలను వెలికితీయడానికి, సాంస్కృతిక ప్రతిభను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. సింగరేణి సంస్థలో నూతనంగా ఉద్యోగాల్లో చేరిన యువ ఉద్యోగులు తమలోని కళా నైపుణ్యాలను వెలికితీసి, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు మరింత ముందుకు వచ్చి తమలోని ప్రతిభను ప్రదర్శిస్తూ కల్చరల్ మీట్‌లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు..

ఈ రీజినల్ స్థాయి సాంస్కృతిక మీట్‌లో జానపద గీతాలు, లలిత గీతాలు, గజల్స్, , కర్ణాటక సంగీతం, వీణ , గిటార్, సింథసైజర్, వయోలిన్, క్లారినెట్, బాంజో, హార్మోనియం వంటి సంగీత విభాగాలతో పాటు కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యం, ఆర్కెస్ట్రా తదితర విభాగాల్లో కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు..

ఉద్యమకారులు ఎవరు ఆత్మహత్య చేసుకోవద్దు

లక్ష్మణ్ మృతి బాధాకరం



యాదాద్రి భువనగిరి/అక్షిత బ్యూరో: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల అంశం కాలయాపన చేయడంతో పాటు ప్రత్యేక వెబ్సైట్ ప్రారంభించకపోవడంతో ఉద్యమకారులు నష్టపోయి ఆర్థికంగా చితికిపోయి సోమవారం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్ని గ్రామానికి చెందిన లక్ష్మణ్ గౌడ్, ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆత్మహత్య చేసుకున్న లక్ష్మణ్ కుటుంబానికి ఒక కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని ఆ కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ వెంటనే ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక వెబ్సైట్ ప్రారంభించాలని క్రిస్టఫర్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కొండాపురం శ్రీనివాస్ ములుగు లక్ష్మయ్య జనార్ధన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పయనం... ప్రాణ సంకటం



మిర్యాలగూడ -సూర్యాపేట వయా భీమవరం రహదారిపై అడుగడుగునా ప్రమాదాలు

పాలకుల నిర్లక్ష్యానికి ప్రజలు బలికావాలా?

తక్షణమే రహదారిని నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలి

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పరశురాములు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : మిర్యాలగూడ -సూర్యాపేట వయా భీమవరం రహదారి అధ్వానంగా మారి ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమించినా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి దుస్థితిపై ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా కేంద్రాన్ని 3 నియోజకవర్గాలతో అనుసంధానించే కీలక రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, అయినప్పటికీ రహదారి మరమ్మతులు, పునర్నిర్మాణంపై పాలకులు కనీస శ్రద్ధ చూపకపోవడం దారుణమని మండిపడ్డారు. గుంతలమయంగా మారిన రహదారిపై ప్రయాణించాలంటే వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బీ శాఖ మంత్రి ఇదే జిల్లాకు చెందిన వారై ఉండి కూడా జిల్లాలోని ప్రధాన రహదారుల దుస్థితిని పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల ప్రాణాల కంటే పాలకులకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమయ్యాయా? ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన తర్వాతే స్పందిస్తారా? అంటూ నిలదీశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సూర్యాపేట--భీమవరం రహదారిని నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలన్నారు. నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల నాయకులు కందుల నాగిరెడ్డి, పెంటమల్ల సుకన్య, శీలం సైదులున్నారు.

సర్పం పల్లి గ్రామంలో దళితులపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలి

నిందితులకు వత్తాస్సు పలుకుతున్న వికారాబాద్ డిఎస్పి, సిఐని సస్పెండ్ చేయాలనీ. డీఎస్పీ ఆఫీస్ ముందు ధర్నా -కెవిపిఎస్ అంబేద్కర్ సంఘం డిమాండ్



వికారాబాద్,అక్షిత బ్యూరో : వికారాబాద్ మండల పరిధిలోని సర్పం పల్లి గ్రామంలో బతుకమ్మ పండుగ సందర్భంగా దళితులపై దాడి చేసిన 15 మంది నిందితులపై ఎస్సీ ఎస్టీ అత్యాయ్యత్నం మర్డర్ కేసులు పెట్టాలని ఫిర్యాదు చేస్తే 14రోజులు గడుస్తున్న నేటి వరకు నిందితులపై కేసులు పెట్టకుండా పిర్యాలదారులపై కేసులు పెట్టి ఇబ్బందుల గురిచేస్తున్న వికారాబాద్ టౌన్ సిఐ డిఎస్పి లపై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని నేడు వికారాబాద్ డిఎస్పి ఆఫీసు ముందు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. వికారాబాద్ డి ఎస్ పి మాట్లాడుతూ దళితులు ఇచ్చిన ఫిర్యాదు పై ఎలాంటి కేసులు చేయను మీకు దిక్కున చోట చెప్పుకోండి అని బూతులు తిడుతూ దళితులపై కేసులు పెట్టిన డీఎస్పీ వికారాబాద్ సిఐ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం నేడు రాజ్యాంగం ఉన్న చట్టాలు ఉన్న వీటిని తుంగలో తొక్కుతూ అగ్రకుల పెత్తందారులకు వత్తాసు పలుకుతూ వాళ్లకు అడుగులకు మడుగులోతూతూ నిందితులకు లొంగిపోయిన వికారాబాద్ సీఐ డీఎస్పీలను వెంటనే సస్పెండ్ చేయాలి. దళితుల దగ్గర ఆస్తులు లేవు అంతస్తులు లేవు అసలు వల్ల దగ్గరికి ఎవరు పోవద్దు. మీ వరకు మీరే ఉండాలి వారితో మీకు సంబంధం లేదంటూ ఇబ్బందుల బొక్క లో దోస్త అంటూ బూతులు తిట్టిన డిఎస్పి దళితులపై దాడి చేసిన నిందితులపై ఎస్సీ ఎస్టీ హత్యయత్నం కేసులు పెట్టి వెంటనే అరెస్టు చేయాలి సీఐ , డీస్పీ లా పై చర్యలు తీసుకోవాలి. లేనిచో రేపు ఎస్పీ ఆఫీసు ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్ జిల్లా కార్యదర్శి సతీష్ అంబేద్కర్ సంఘం నాయకు జగన్ అనశీదు,బాలరాజు యాదయ్య వెంకటయ్య సత్తయ్య ఆనందం సుధాకర్ బాబయ్య జగన్ నర్సింలు అనంతయ్య సత్యనారాయణ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

నెర్రెబారుతున్న చెల్లెపాడు ఆయకట్టు భూములు!

రూ. 47 లక్షలతో శంకుస్థాపన చేసినా కదలని పునరుద్ధరణ పనులు

దొంగల పాలవుతున్న విలువైన పరికరాలు, మోటార్లు

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై రైతన్నల ఆగ్రహం మంత్రి సొంతగడ్డ పైనే సాగునీటికి కటకట





చిన్నంబావి, అక్షిత న్యూస్: చిన్నంబావి మండలంలోని చెల్లెపాడు ఎత్తిపోతల పథకం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో పూర్తిగా నిరుపయోగంగా మారింది. మంత్రి జూపల్లి కృష్ణారావు సొంతగడ్డపైనే సాగునీటి రంగానికి తూట్లు పడుతున్నాయి. ఉమ్మడి ఏపీలో మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో, స్వర్గీయ రామచంద్రరావు చొరవతో నెదర్లాండ్స్ సాంకేతిక పరిజ్ఞానంతో నాలుగు గ్రామాల్లోని 750 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టుల పునరుద్ధరణకు పెద్దపీట వేయగా.. ఇందులో భాగంగానే 2019 మార్చి 5న రూ. 47 లక్షలతో ఈ పథకానికి పునరుద్ధరణ పనులకు అప్పట్లో శంకుస్థాపన జరిగింది. అయితే, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక మంత్రి ఉదాసీన వైఖరి కారణంగా ఈ పనులు పూర్తిగా అటకెక్కాయి. పంప్‌హౌస్‌లలో భద్రత కరవై మోటార్లు, వైర్లు, విలువైన పరికరాలు దొంగలపాలు అవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఎస్సీ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు మాదాసి చిన్న మల్లన్న మండిపడ్డారు.

మంగళవారం ఆయన చెల్లెపాడు లిఫ్ట్ పంప్ హౌస్‌ను సందర్శించి అక్కడి దయనీయ స్థితిని పరిశీలించారు. మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత నియోజకవర్గంలోనే ఎత్తిపోతల పథకాలకు ఈ దుస్థితి పట్టడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే లిఫ్ట్‌ను పునరుద్ధరించి ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

యువత క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడవద్దు..

ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవాలి

షాద్‌నగర్‌కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చంద్రకళ కుటుంబానికి అండగా ఉంటాం..

ప్రభుత్వం తరఫున ఆదుకుంటాం

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా..

రూ.25 వేల ఆర్థిక సాయం అందజేత



షాద్‌నగర్, అక్షిత ప్రతినిధి: కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం లో ఎల్ఎల్‌బీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న షాద్‌నగర్‌కు చెందిన దక్కలి సామాజిక వర్గ విద్యార్థిని డాకూరి చంద్రకళ ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విషాదాన్ని కలిగించిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో ఓ పేద కుటుంబం ఆశలు ఆవిరయ్యాయని, ఉన్నత విద్యను అభ్యసిస్తూ జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాల్సిన యువతి ఇలా అర్ధంతరంగా తనువు చాలించడం బాధాకరమని పేర్కొన్నారు. మంగళవారం షాద్‌నగర్‌లోని చంద్రకళ నివాసానికి ఎస్సీ విభాగం కాంగ్రెస్ చైర్మన్ జంగారి రవి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కార్యక్రమానికి వెళ్లిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆమె చిత్రపటానికి నివాళులర్పించి, తల్లిదండ్రులు లక్ష్మమ్మ, చిన్నయ్యలను పరామర్శించారు. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ఎంతో వెనుకబడిన దక్కలి సామాజిక వర్గం నుంచి ఉన్నత విద్యను అభ్యసిస్తూ ముందుకు సాగుతున్న చంద్రకళ మృతి తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున రావాల్సిన సహాయాన్ని త్వరితగతిన అందించేందుకు కృషి చేస్తానని, వ్యక్తిగతంగా కూడా అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా ఆత్మహత్య పరిష్కారం కాదని,



యువత క్షణికావేశంలో విలువైన జీవితాలను ముగించుకోవద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కష్టాలను ధైర్యంగా ఎదుర్కొంటూ, చదువుతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అట్టడుగు వర్గాల నుంచి ఎంతోమంది మహనీయులు కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగారని, వారిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆగిర్యాల కృష్ణారెడ్డి, గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్, జమృత్ ఖాన్, బాధేపల్లి సిద్ధార్థ, కౌన్సిలర్ మురళీమోహన్ ఆప్పి, కాంగ్రెస్ ఎస్సీ విభాగం నియోజకవర్గ చైర్మన్ జాంగారి రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహులు, గోధ మాధవులు యాదవ్, చించేడ్ అనంతం, వీర్లపల్లి అన్వర్, సురేష్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గడ్డం జంగయ్య, గొర్ల రాము, మాజీ ఉపసర్పంచ్ సీతారాం, దేవగిరి కృష్ణ, దళిత సంఘాల నాయకులు సింగపగా జంగయ్య, ఎర్ర నర్సింహులు, భేరి లింగం తదితరులు పాల్గొన్నారు..

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు..

షాద్‌నగర్‌లో బ్లాక్‌స్పాట్లను పరిశీలించిన వివిధ శాఖల అధికారులు

రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా రంగారెడ్డిని తీర్చిదిద్దడమే ధ్యేయం

ప్రమాదాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యం





షాద్ నగర్, అక్షిత ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, వాటి కారణంగా ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ప్రమాదాల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సేవ్ లైఫ్ ఫౌండేషన్ అందించిన డేటా ఆధారంగా ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారు.దేశవ్యాప్తంగా అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న 100 జిల్లాలను గుర్తించగా,తెలంగాణ రాష్ట్రం నుంచి ఏడు జిల్లాలు ఈ జాబితాలో ఉన్నాయని, వాటిలో రంగారెడ్డి జిల్లా కూడా ఒకటని రవాణా శాఖ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి వాసుదేవరావు తెలిపారు.సేవ్ లైఫ్ ఫౌండేషన్ అందించిన కోఆర్డినేట్ల ఆధారంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్‌స్పాట్లను) పోలీసు, ఆర్‌అండ్‌బీ,నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి సంయుక్తంగా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు కారణమవుతున్న సమస్యలను గుర్తించి తక్షణమే చిన్నచిన్న మరమ్మతులు, అవసరమైన దిద్దుబాటు చర్యలు చేపడుతున్నామన్నారు. తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో తగ్గించి జీరో స్థాయికి తీసుకురావడానికి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.కొత్తూరు ట్రాఫిక్ సీఐ ఉపేందర్ మాట్లాడుతూ,, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రంగారెడ్డి జిల్లాలో గుర్తించిన ప్రమాదకర ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.కోత్తూరు పరిధిలో మూడు,నందిగామలో ఒకటి, చేజర్లలో ఒకటి కలిపి మొత్తం ఐదు ప్రాంతాలను ఇన్‌స్పెక్టర్ కమ్ అడ్మిన్ ట్రాఫిక్ బృందం పరిశీలించినట్లు వివరించారు.ఆర్టీఏ,నేషనల్ హైవే అథారిటీ, ఆర్‌అండ్‌బీ,లా అండ్ ఆర్డర్ పోలీసులు,ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషిస్తున్నారని తెలిపారు. ప్రమాదాల నివారణకు స్వల్పకాలిక,దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించడంతో పాటు ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తామన్నారు. అవసరమైన భద్రతా చర్యలు చేపట్టిన అనంతరం యాక్సిడెంట్ టేకెన్ రిపోర్టును ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదని,ప్రజలు కూడా ఇందులో భాగస్వాములు కావాలని అధికారులు కోరారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ,వేగ నియంత్రణ,హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం వంటి భద్రతా చర్యలు పాటించాలని సూచించారు.ప్రమాదాల నివారణకు పోలీసు,రవాణా శాఖ అధికారులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి, రవాణా కార్యాలయం ఇన్చార్జి రంగారెడ్డి జిల్లా వాసుదేవరావు, బి.స్వాతి సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారిని, ట్రాఫిక్ సిఐ కొత్తూర్ ఉపేందర్,కొత్తూరు ఎస్సై దేవరాజ్, ఆర్ అండ్ బి అధికారి రాజశేఖర్, నేషనల్ హైవే అధికారి మరియు తదితరులు పాల్గొన్నారు.

కంది వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. భార్యాభర్తలు దుర్మరణం

అతివేగంతో అదుపుతప్పి

డివైడర్‌ను ఢీకొన్న కారు.. అక్కడికక్కడే ఇద్దరి మృతి



సంగారెడ్డి అక్షిత బ్యూరో: సంగారెడ్డి మండలం కంది గ్రామ పరిధిలో మంగళవారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి మండలం గజులగూడెం గ్రామానికి చెందిన యెల్లకొండ నరసింహులు (40), ఆయన భార్య మౌనిక (33) ఫోర్డ్ కారులో (నంబరు టి ఎస్ 07 హెచ్ ఎం7749) శంకర్‌పల్లి నుంచి సంగారెడ్డి వైపు ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో కంది గ్రామం సమీపానికి చేరుకోగానే కారు అతివేగం, అజాగ్రత్త కారణంగా అదుపుతప్పి రహదారి మధ్యలోని డివైడర్‌ను బలంగా ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నరసింహులు, మౌనిక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను సేకరించారు. ఈ ఘటనతో గజులగూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

టీ-10 క్రికెట్ ఫెడరేషన్ తెలంగాణ ఉపాధ్యక్షులుగా మునగారి కృష్ణ నియామకం



వనపర్తి అక్షిత ప్రతినిధి : టీ-10 క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది మునగారి కృష్ణ నియమితులయ్యారు. అదేవిధంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులుగా కూడా ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి మారపెల్లి కుమార్ అక్టోబర్ 28, 2026న అధికారిక నియామక ఉత్తర్వులను జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా టీ-10 క్రికెట్ క్రీడను అభివృద్ధి చేయడం, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు నిర్వహించడం లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మునగారి కృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జాతీయ ప్రధాన కార్యదర్శి మారపెల్లి కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలోని ప్రతి జిల్లాలో టీ-10 క్రికెట్ ను విస్తరించేందుకు కృషి చేస్తానని, ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో క్రీడాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడాకారులకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.

రేలారే రేలా గాయకుడికి ఘనంగా సన్మానం



ఇచ్ఛోడ అక్షిత న్యూస్: రేలారే రేలా జానపద గాయ కుడు చాహకటి రవి కి మంగళవారం స్వంత గ్రామం దుబార్ పేటలో గిరిజనులు ఘనంగా సన్మానం చేశా రు. తెలంగాణ బతుకమ్మ సంబరాలను అమెరికా దేశంలో ఇటీవలనే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రేలారే రేలా జానపద గాయకుడు రవి కి ఆహ్వానం అందడంతో అమెరికాకు వెళ్ళాడు. మన బతుకమ్మ సంబరాలు ఉట్టి పడేలా తన ఆట, పాటలతో అందర్నీ ఉర్రూతలూగించాడు. తన కార్యక్రమాన్ని విజయ వంతంగా ముగించుకుని దుబార్ పేటకు వచ్చిన సందర్భంగా ఆదివాసీల సంఘాల తరుపున శాలువా లతో సత్కరించారు. అక్కడ బతుకమ్మ సంబరాల గురించి, చెందిన కార్యక్రమం వివరాలను గ్రామస్తుల కు వివరించారు. ఎక్కడో ఉన్న అమెరికా దేశంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమానికి మారుమూల గిరిజన గ్రామం నుంచి జానపద గాయకుడు వెళ్ళడం తమ గ్రామానికి మరింత గుర్తింపు వచ్చిందని ఆది వాసీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంరం సత్యవతి కోటేశ్వర్, మాడవి భీంరావు. గ్రామం పటేల్ సిదం జ్యోతిరామ్, కాత్లే జంగు, గణపతి, చాహకటి రమేష్, పవన్, కాత్లే విఠల్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న మహిళకు వసుధ ఫౌండేషన్ అండ



భద్రాచలం అక్షిత న్యూస్: కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ నిరుపేద మహిళకు వసుధ ఫౌండేషన్ చేయూతనందించింది. భద్రాచలం పట్టణ పరిధిలోని సీతారాం నగర్ కాలనీకి చెందిన అర్జునపూడి నవత కు వైద్య చికిత్స నిమిత్తం రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని వసుధ ఫౌండేషన్ అందించి తన మానవత్వాన్ని చాటుకుంది..

వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు సహకారంతో, ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాస్ రాజు బాధిత మహిళకు ఈ ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనారోగ్యంతో పోరాడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక పరిస్థితులు మరో భారంగా మారుతున్న తరుణంలో ఫౌండేషన్ అందించిన సాయం బాధితురాలికి కొంత ఊరటనిచ్చింది..

ఆపదలో ఆదుకోవడమే అసలైన సేవ..!

ఈ సందర్భంగా సమాజ సేవకుడు, యువ నాయకుడు, బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ సంతోష్ కుమార్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ఎదుటివారిని ఆదుకోవడమే అసలైన సేవ అని సేవా సంకల్పంతో వసుధ ఫౌండేషన్ విద్య, వైద్య రంగాల్లో నిరుపేదలకు అండగా నిలుస్తోందనిఅయన పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి పేదలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.

అధిక ధరకు బియ్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, విద్యాసంస్థల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





అక్షిత బ్యూరో, మంచిర్యాల : అధిక ధరలకు బియ్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణం మెయిన్ రోడ్డులో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు లోబడి బియ్యం విక్రయాలు జరిపేందుకు వీలుగా శ్రీనాథ్ ట్రేడర్స్ వారు నూతనంగా ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి, సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరలకు మించి అమ్మకాలు జరుపకూడదని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బి.పి.టి, హెచ్.ఎం.టి. తదితర రకాల బియ్యంను ప్రభుత్వ నిర్దేశిత ధరలకు అందించేందుకు గజానన్ ఇండస్ట్రీస్ ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ నిర్ణీత ధరకే విక్రయాలు జరిగేలా రెవెన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులతో ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన ప్రీమియం క్వాలిటీ బి.పి.టి. రా రైస్ బ్యాగ్ ను 1430 రూపాయలు, హెచ్.ఎం.టి స్టీమ్ రకం బియ్యం బస్తా 1898 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయాలు జరుపుతామని నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని చున్నంబట్టివాడ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

జైపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. నిర్ణీత మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాలను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

అనంతరం చెన్నూర్ మున్సిపాలిటీలో అమృత్ 2.0 పథకం క్రింద చేపడుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించి, పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి, ఉపాధ్యాయులు సమయానికి విధులకు హాజరుకావాలని, విద్యార్థుల హాజరు శాతం, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యార్థినులకు మంజూరైన పడకలు, పరుపులను పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

గీతం ఇన్నోవేషన్ ఛాలెంజ్...

2026 ఆలోచనలను ప్రదర్శించడానికి యువ ఆవిష్కర్తలకు ఆహ్వానం

భవిష్యత్తు నిర్మించుకోవడానికి రూ.50 లక్షల వరకు నగదు పురస్కారాలు

పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి: దేశవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలను ఆహ్వానించి, వారి ఆలోచనలను తెలుసుకుని, వాటికి రెక్కలిచ్చేలా దాదాపు 50 లక్షల రూపాయల నగదు పురస్కారాలతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్నోవేషన్ ఛాలెంజ్ (జీఐసీ) 2026 ఆరవ ఎడిషన్ ను నిర్వహించనుంది. గీతంలోని వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా, బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సౌజన్యంతో దీనిని ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి విద్యార్థి వెంచర్ ఛాలెంజ్, ఆశాజనకమైన ఆలోచనలను ప్రభావవంతమైన, విస్తరించదగిన వెంచర్లుగా మార్చడానికి యువ ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది. పాఠశాల (10 నుంచి 12 తరగతులు), అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులను, 2025 నుంచి పట్టభద్రులైన వారిని నిజ ప్రపంచ సవాళ్లను పరిష్కరించే వినూత్న పరిష్కారాలను సమర్పించమని ఈ ఛాలెంజ్ ఆహ్వానిస్తోంది. ఈ పోటీలో జూనియర్, సీనియర్ అనే రెండు విభాగాలున్నాయి. ఇవి నగదు బహుమతులు, నిపుణుల మార్గదర్శకత్వం, వెంచర్ కోచింగ్, ఇంక్యుబేషన్ అవకాశాలు, భారతదేశంలోని అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ ఎకోసిస్టమ్ లోకి ప్రవేశాన్ని కల్పిస్తాయి. జీఐసీ 2026 ఒక క్రమబద్ధమైన ప్రయాణంలో ఆన్ లైన్ స్క్రీనింగ్, వర్చువల్ బూట్ క్యాంప్, వ్యక్తిగత మార్గదర్శకత్వం వంటివి ఈనెల 20, 21 తేదీలలో ఆన్ లైన్ సెమీ-ఫైనల్స్ తో ప్రారంభమైన డిసెంబరు 11న గీతం హైదరాబాదులో జరిగే జాతీయ గ్రాండ్ ఫైనల్ తో ముగుస్తుంది. ఈ ఛాలెంజ్ వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి (క్లైమేట్ టెక్), సుస్థిరత, వ్యవసాయం, ఫుడ్ టెక్, ఆరోగ్య సంరక్షణ, బయోటెక్నాలజీ, డీప్ టెక్, స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, క్రీడలు, ఫిట్ నెస్, నేరుగా వినియోగదారులకు (డీ2సీ), ప్రజలు నేరుగా కొనుగోలు చేసి వినియోగించే ఉత్పత్తుల బ్రాండులు (కన్స్యూమర్ బ్రాండ్స్) వంటి కీలక అంశాలలో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తోంది. పోటీతో పాటు జీఐసీలో పాల్గొనే వారికి పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, పరిశ్రమల అగ్రనేతలు, అనుభవజ్ఞులైన మెంటర్ల (మార్గదర్శుల)తో సంభాషించే అవకాశాలు లభిస్తాయి. ఈ రివార్డులలో సీనియర్ ట్రాక్ లో రెండు లక్షల రూపాయల వరకు నగదు బహుమతులు, గీతం (ఐ టి బి ఐ) లో ఆరు నెలల ఇంక్యుబేషన్ అవకాశాలుంటాయి. జూనియర్ ట్రాక్ ఫైనలిస్టుల కోసం లీడ్ ప్రోగ్రామ్ తో పాటు ఒక ఏడాది పాటు వ్యక్తిగతంగా వెంచర్ కోచింగ్ ఉన్నాయి. ఇవేగాక, ఉత్తమ సామాజిక ప్రభావ వ్యాపార ఆలోచన అవార్డు, లెజెన్ జాన్సన్ పీపుల్స్ ఛాయిస్ అవార్డు, డాక్టర్ జీవీవీ రావు యంగ్ ఇంజనీర్ డ్రీమర్ అవార్డులు వంటి ప్రత్యేక గుర్తింపులు కూడా ఉన్నాయి. భాగస్వాముల బలమైన నెట్ వర్కు మద్దతుతో ఐదు వేలకు పైగా స్టార్టప్ ఆలోచనలు, వందకు పైగా పిచ్ లు, 50కి పైగా జ్యూరీ సభ్యులు, 30కి పైగా భాగస్వాములు, 29 రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని ఒకచోట చేర్చి, భారతదేశ విద్యార్థి ఆవిష్కరణ, వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడమే జీఐసీ లక్ష్యం.

ఇందులో పాల్గొనాలని అభిలషించే వారు ఈనెల 7వ తేదీలోగా తమ పేర్లను జీఐసీ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాల కోసం 90630 65811, 83283 34930 నంబర్లను సంప్రదించాలి లేదా స్త్రఅఎస్త్రత్ఖుఎ.వఒబ కు ఈ-మెయిల్ చేయాలి.

నగర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాం

మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్ అక్షిత బ్యూరో: నగరాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ, పారదర్శకతతో తమ పాలకవర్గం ముందుకు సాగుతుందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా మంగళవారం నగరంలోని 3వ, 5వ డివిజన్లలో మేయర్ పర్యటించారు. రూ. 1.15 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 3 వ డివిజన్ తీగలగుట్టపల్లిలో స్థానిక కార్పొరేటర్ సాదినేని లావణ్య మునిందర్ తో కలిసి నగరపాలక సంస్థకు చెందిన రూ. 38 లక్షల సాధారణ నిధులతో సీసీ రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమీ పూజ చేశారు. అనంతరం 5 వ డివిజన్ సిటిజన్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ గాదె రూప శ్రీనివాస్ తో కలిసి రెండు చోట్ల యూఐడీఎఫ్ కు చెందిన రూ.77 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. చేపట్టిన పనులను త్వరగా ప్రారంభం చేసి నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సూచనల మేరకు తమ పాలకవర్గం పారదర్శకత అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. పాలకవర్గం ఏర్పడి 10 మాసాల్లో నగరాభివృద్ధికి వందల కోట్లు కేటాయించి నగర అభివృద్ధిని నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. యూఐడీఎఫ్ నిధులతో ఒక వైపు నగరపాలక సంస్థ సాధారణ నిధులతో మరో వైపు 66 డివిజన్లలో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధికి నోచుకోని విలిన శివారు ప్రాంతాల డివిజన్ల అభివృద్ధి పైన ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. బొమ్మకల్ ప్రాంతంలోని 5 వ డివిజన్ అభివృద్ధి కోసం ఇప్పటి వరకు యూఐడీఎఫ్ లో దాదాపు రూ. 1.00 కోటి కేటాయించామని తెలిపారు. ఇందులో బాగంగానే 77 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. అభివృద్ధి చెందని ప్రాంతాలను అభివృద్ధి వైపు నడిపించి స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా విలీన గ్రామాల డివిజన్ల ప్రజల త్రాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అమృత్ 2.0 పథకంలో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ప్రతి కాలనికీ త్రాగు నీటి పైపు లైన్ నిర్మాణం పనులు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం వాటి పనులు కూడ పురోగతిలో ఉన్నాయని త్వరలోనే విలీన గ్రామాల డివిజన్ల త్రాగు నీరు అందించస్తామని తెలిపారు. మరో 30 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో త్వరలోనే డివిజన్ల వారిగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. నగర ప్రజలకు సమస్యగా మారిన డంపింగ్ యార్డు శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టామని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద దాదాపు 17 కోట్లు కేటాయించి బయోమైనింగ్ ప్రక్రియ త్వరలో చేపడుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా యూసిఎఫ్ కింద డంపింగ్ యార్డు ప్రక్షాళన కోసం 80 కోట్లు కేటాయించి టెండర్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. త్వరలోనే డంపింగ్ యార్డు లో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి సాలిడ్ మేనేజ్మెంట్ ద్వారా చెత్తను తొలగించేందుకు చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. రెండు విధనాలను పూర్తి స్థాయిలో అమలు చేసి డంపింగ్ యార్డు కు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మా పాలకవర్గం పై ప్రతిపక్షాలు నిరాధారమైన ఆరోపణలు చేస్తూ... ప్రజలను తప్పుదొవ పట్టించే ప్రయత్నం చేయడం చాలా దుర్మార్గం అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండ మా పాలకవర్గం పని చేస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుత గ్లోబల్ వామింగ్, ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు. వేసవి కాలం ముగినా, వేసవిని తలపించే ఎండలు మండిపోవడం భూగర్భ జలాలు అడుగండి పోయే ప్రమాదం పొంచి ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ముందస్తు జాగ్రత్తతో వ్యవహరించాలని పిలుపు నిచ్చారు. నగరపాలక సంస్థ ద్వారా సరఫరా చేసే నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. నీటిని వృధా చేయవద్దని అవసరాల మేరకే వాడుకోవాలన్నారు. ప్రతి నీటి బొట్టును జాగ్రత్తగా వినియోగిస్తేనే రాబోయే ముప్పును నివారించవచ్చని పిలుపు నిచ్చారు. నీటి బొట్టును ఓడిసి పట్టేందుకు నగర ప్రజలు ప్రతి నివాసం ఇంకుడు గుంతలను నిర్మాణం చేస్కోవాలని అన్నారు. ఇంకుడు గుంతలను తప్పక ఏర్పాటు చేసుకొని భూగర్భ జాలాలను పెంచేలా ప్రజలు భాధ్యతగా వ్యవహరించాలన్నారు. నగరపాలక సంస్థ ద్వారా కూడ రేయిన్ వాటర్ హార్వేస్టింగ్ చేపట్టే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ నగరాన్ని తెలంగాణలోనే అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో తమ పాలకవర్గం ముందుకు సాగుతుందని,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సలహా సూచనల మేరకు నగరపాలక సంస్థ పరిదిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలు అభివృద్ధి లో భాగస్వాములు కావాలని నగరాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదాయమే లక్ష్యం.. పారదర్శకంగానే వేలం ప్రక్రియ!

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు యాక్షన్ నిర్వహిస్తాం

నిబంధనలకు అనుగుణంగా పారదర్శకత, జవాబుదారీతనంతో ముందుకు సాగుతాం

ప్రభుత్వానికి ఆదాయం పెంచే ఆలోచనతోనే కార్యాచరణ

ఎంపీడీవో జి.యాదగిరి స్పష్టీకరణ



పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి: మండల ప్రజా పరిషత్ పరిధిలోని దుకాణ సముదాయాల వేలం, నిర్వహణకు సంబంధించిన అంశాలపై మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జి.యాదగిరి స్పందించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తదుపరి కార్యాచరణ చేపడతామని స్పష్టం చేశారు. వేలం ప్రక్రియను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయం పెంచాలనే ఉద్దేశంతోనే అధికారులు ముందుకు సాగుతున్నారని ఆయన వివరించారు.జిల్లా అధికారుల ఆదేశాల మేరకే తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ వ్యవహారంలో తదుపరి కార్యాచరణపై స్పందించిన ఎంపీడీవో యాదగిరి, జిల్లా అధికారుల ఆదేశాలను అనుసరించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. వేలం నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిబంధనలను పాటిస్తామని వెల్లడించారు.

ప్రభుత్వ ఆదాయానికి ప్రాధాన్యత!

ప్రభుత్వానికి గరిష్ఠ ఆదాయం సమకూర్చడమే తమ ఆలోచన అని ఎంపీడీవో పేర్కొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయం ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడేలా ఉండాలంటే వేలం ప్రక్రియలో పోటీతత్వం, సమాన అవకాశాలు, పారదర్శకత తప్పనిసరిగా ఉండాలి. ఈ దిశగా అధికారులు వ్యవహరిస్తారని ఆయన వివరించారు.కార్యాచరణలోనూ పారదర్శకత కనిపించాలి... అధికారులు పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరిస్తామని ప్రకటించడం ఆహ్వానించదగిన విషయమే. అయితే ఆ హామీలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా లేదా అన్నదే ఇప్పుడు కీలకం. వేలం ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, అద్దె ప్రతిపాదనలు, ప్రభుత్వానికి సమకూరే ఆదాయం, వేలం నిర్వహణ విధానం వంటి వివరాలు ప్రజలకు స్పష్టంగా అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది.

అధికారుల తదుపరి అడుగులపై ఆసక్తి!

ఎంపీడీవో ఇచ్చిన వివరణతో ఈ వ్యవహారంపై అధికారిక వైఖరి వెల్లడైంది. ఇప్పుడు జిల్లా అధికారుల ఆదేశాలు ఎప్పుడు వెలువడతాయి? వేలం ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమవుతుంది? ప్రభుత్వానికి ఆశించిన ఆదాయం సమకూరేలా ఎలాంటి చర్యలు చేపడతారు? అన్న అంశాలపై ఆసక్తి నెలకొంది.

ప్రభుత్వ ఆస్తుల నిర్వహణలో ప్రజాధనానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రతి నిర్ణయం నిబంధనలకు అనుగుణంగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

చిట్టీ పేరుతో ఎస్సీ మహిళకు రూ.2.20 లక్షల టోకరా!

కులం పేరుతో దూషించి బెదిరింపులు..

నిందితుడిపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ డిమాండ్



అక్షిత ప్రతినిధి

భూపాలపల్లి: ప్రైవేటు చిట్టీ పేరుతో ఎస్సీ మహిళ గందం లతను రూ. 2.20 లక్షలు మోసం చేయడంతో పాటు కులం పేరుతో దూషించి బెదిరించిన ఘటనను బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సదానందం మురారి తీవ్రంగా ఖండించారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు..

బుధవారం గందం లత గణపురం పోలీస్ స్టేషన్ లో ఓ వ్యక్తి పై ఫిర్యాదు చేశారు..బాధితురాలి ఫిర్యాదు ప్రకారం 2022లో రూ.10 లక్షల చిట్టీలో చేరిన లతకు చిట్టీ గడువు పూర్తయినప్పటికీ రావాల్సిన మొత్తం చెల్లించకుండా, ఆమె బ్యాంకు ఖాతా నుంచి రూ. 2.20 లక్షలు కాజేసినట్లు ఆరోపించారు. డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగినందుకు కులం పేరుతో దూషించడమే కాకుండా దాడికి యత్నించినట్లు పేర్కొన్నారు..

ఈ ఘటనపై నిందితుడు చంద్రశేఖర్‌పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, బాధితురాలి సొమ్మును రికవరీ చేసి ఆమె కుటుంబానికి పోలీసు రక్షణ కల్పించాలని మురారి డిమాండ్ చేశారు. 24 గంటల్లో పోలీసులు చర్యలు తీసుకోకపోతే ఘనపురం పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు..

పాడైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



చేర్యాల అక్షిత ప్రతినిధి: అనుమతులు లేకుండా విచ్చలవిడిగా రోడ్ల తవ్వకాలు చేపపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అధికారులను కోరారు. మంగళవారం చేర్యాల పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నీటి సరఫరా పైపులైన్ల పేరుతో చేర్యాల అంగడి బజార్ చౌరస్తా నుండి పెద్దమ్మ గడ్డ వరకు బీటీ రోడ్లను అధిక సంఖ్యలో రోడ్ల తవ్వకాలు జరపడంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమై అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఆకునూరు వరకు కొన్నిచోట్ల తవ్వకాలు జరిపి నిర్లక్ష్యంగా వదిలేశారని తెలిపారు. ఈ ప్రాంతం మీదుగా వందలాది మంది ఇతర ప్రాంతాలకు నిత్యం ప్రయాణం చేస్తుంటారని, ప్రయాణం చేయాలంటే నరకయాతన పడుతూ కొంతమందికి రోడ్డు ప్రమాదం జరిగి గాయలపాలైన సంఘటనలు ఉన్నాయని అన్నారు. ఆర్ అండ్ బీ అధికారులు వెంటనే ఈ రోడ్డును తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. వారి వెంట సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కార్యవర్గ సభ్యులు గూడెపు సుదర్శన్, పోషబోయిన పరమ శేఖర్ ఉన్నారు.

కళ్యాణలక్ష్మితో ఆర్థిక భరోసా

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

30 లక్షల 28 వేల 509 రూపాయల విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



గంగాధర అక్షిత న్యూస్: పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఆడ పిల్లల పెళ్లికి కల్యాణ లక్ష్మి పథకం ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద 30 లక్షల 28 వేల 509 రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు అయింది. మంగళవారం గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, తాసిల్దార్ అంబటి రజిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిరుత మంగ,మాజీ జెడ్పిటిసి గునుకొండ బాబు,సత్తు కనకయ్య, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు ముద్దం నగేష్,సర్పంచ్ లు పడాల భాగ్యలక్ష్మి రాజన్న,వేముల భాస్కర్,రామిడి రాజిరెడ్డి,రేండ్ల శ్రీనివాస్,బీర్ల ఆనంద్,ఆరె తేజశ్రీ – రాజశేఖర్,మల్కాపురం రాజేశ్వరి రాజేశం,కడారి రేణుక కనకయ్య,ఈటవేని శ్రీనివాస్,కోలేపాక కవిత మల్లేశం,ధీకొండ బాబలక్ష్మి మధు,దానే అనసూర్య ఓదెలు,గుండవేని లావణ్య తిరుపతి,ఎట్టెపు కనకయ్య,గంకిడి సంధ్య చంద్ర రెడ్డి,కాంగ్రెస్ నాయకులు సాగి అజయ్ రావు,రోమల రమేష్ ,కర్ర బాపు రెడ్డి,రాచమల్ల భాస్కర్,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,బురుగు గంగన్న,అత్తపురం తిరుపతి, గంగాధర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మురసు తుఫాను ప్రభావంతో నేలకొరిగిన వరి పంటలు

రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకుల డిమాండ్



చిలుకూరు, నవంబరు 03,(అక్షిత న్యూస్): మురసు తుఫాను ప్రభావంతో చిలుకూరు మండల వ్యాప్తంగా వరి పంటలు నేలకొరిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన వరి పంట చేతికొచ్చే సమయంలో తుఫాను ప్రభావంతో నేలకొరగడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.పంట సాగు కోసం వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి, రేయింబవళ్లు కష్టపడి పండించిన పంట ప్రకృతి వైపరీత్యం కారణంగా దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి పంటలు నేలకొరగడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని వాపోతున్నారు.ప్రభుత్వ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

షాద్‌నగర్ ప్రజలకు శుభవార్త..

50 రోజుల్లో చటాన్‌పల్లి ఆర్వోబీ పనులు ప్రారంభం!

షాద్ నగర్ బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: నియోజకవర్గ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణ పనులకు త్వరలో మార్గం సుగమం కానుంది. మరో 50 రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని రైల్వే అధికారులు వెల్లడించినట్లు బీజేపీ నాయకుడు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కీలకమైన 20ఏ భూసేకరణ నోటిఫికేషన్ ప్రక్రియ వేగవంతమైంది.

అక్టోబర్ 31న భూసేకరణ నోటిఫికేషన్‌కు సంబంధించిన సర్వే నివేదికను రెవెన్యూ అధికారులు సిద్ధం చేయగా, నవంబర్ 3న రైల్వే అధికారులు రెవెన్యూ శాఖ నుంచి ఆ నివేదికను స్వీకరించి తమ కార్యాలయానికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఎంపీ డీకే అరుణ సూచన మేరకు రైల్వే కార్యాలయానికి వెళ్లి అధికారులతో చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే సేఫ్టీ ప్రాజెక్ట్ అధికారులు కీలక వివరాలు వెల్లడించారని చెప్పారు.

వచ్చే వారం రోజుల్లో 20ఏ భూసేకరణ నోటిఫికేషన్ ప్రచురిస్తామని, అనంతరం టెండర్లు పిలిచి 30 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆర్ఎస్పీ సీఈవో మురళీకృష్ణ కుమార్ తెలిపినట్లు వెల్లడించారు. గరిష్ఠంగా మరో 50 రోజుల్లో పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ఎల్‌సీ నంబర్ 28కు సంబంధించి మరో 15 రోజుల్లో సర్వే పూర్తి చేసి, ఆ తర్వాత నెల నుంచి నెలన్నర వ్యవధిలో టెండర్లు పిలిచేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

గత 60 రోజులుగా 20ఏ సర్టిఫికెట్ కోసం ఎదురుచూస్తున్నామని రైల్వే అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు. చటాన్‌పల్లి ఆర్వోబీ నిర్మాణానికి సంబంధించి కీలక పురోగతి సాధించిన నేపథ్యంలో ఎంపీ డీకే అరుణ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల తరఫున, బీజేపీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ..

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి...

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా సర్వోత్తం రెడ్డిని గెలిపించాలి..



కాజీపేట్, అక్షిత ప్రతినిధి : కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి, విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విశ్వవిద్యాలయానికి అవసరమైన నిధులు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డికి పట్టభద్రులు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు.

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గంద్ర సత్యనారాయణ రావు, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి ఉన్నత విద్యావంతుడని, విద్యారంగంపై మంచి అవగాహన కలిగిన వ్యక్తి అని అన్నారు. ఆయన తండ్రి టైగర్ దామోదర్ రెడ్డి ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిన గొప్ప నాయకుడని, అలాంటి త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన సర్వోత్తం రెడ్డికి పట్టభద్రులు ఆశీర్వాదం అందించాలని కోరారు. కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించామని, అసెంబ్లీలోనూ యూనివర్సిటీ సమస్యలను ప్రస్తావించామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 19వ తేదీలోపు యూనివర్సిటీని సందర్శించే అవకాశం ఉందని, ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. గత మూడేళ్లలో వరంగల్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని పరిశీలించి పట్టభద్రులు ఆలోచనాత్మకంగా ఓటు వేయాలని కోరారు.

ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



వరంగల్, అక్షిత బ్యూరో; రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికి ప్రత్యేక పూజల నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఆలయ అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆలయ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సునీత,జడ్పి సీఈఓ వసంత,డిఆర్డిఓ నాగ పద్మజ , ఆర్డీవో సుమ , తహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ఆలయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.